# దళితబంధు ఇచ్చేదెన్నడు



**కరీంనగర్, –నవభూమి:** దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు హుజూరాబాద్ నియోజకవర్గంలో మొత్తం 18,021 మందికి పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ఎంపికైన ప్రతి లబ్ధిదారుకు 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రకంగా 9,873 మందికి పూర్తి స్థాయిలో ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మిగిలిన 8,148 మందికి వారి అవసరాన్ని బట్టి ఆర్థిక సహాయాన్ని విడిపించుకునే అవకాశం ఇచ్చింది. మిగతా మొత్తాన్ని విడుదల చేసేందుకు కసరత్తు జరుగుతుండగానే 2023 డిసెంబర్‌లో ఎన్నికలు రావడం, ఎన్నికల కమిషన్ దళిత బంధు పథకంపై ఆంక్షలు విధించడంతో రెండో విడుత ఆర్థిక సహాయం లబ్ధిదారులు విడిపించుకోలేని పరిస్థితి ఏర్పడింది. అప్పటికి లబ్ధిదారుల ఖాతాల్లోనే ఉన్న నిధులను ఎన్నికల తర్వాత కూడా విడిపించుకోవచ్చని అందరు భావించారు. కానీ, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల ఖాతాలపై ఆంక్షలు విధించింది. దీంతో ఆర్థిక సహాయాన్ని తమ వ్యాపార అవసరాలకు విడిపించుకొనే ప్రయత్నం చేయగా లబ్ధిదారులకు చుక్కెదురైంది. కక్ష కట్టినట్టే చేస్తున్నరు దళితబంధు అంటేనే కక్ష కట్టినట్టు చూస్తున్రు. రెండో విడుత పైసలు ఎందుకు ఫ్రీజ్ చేసినట్లు? అసెంబ్లీ ఎన్నికల ఓట్లతోని సంబంధం లేకుంటనే మా ఖాతాలల్ల పైసలు పడ్డయి. మా పైసలు మాకు ఇచ్చేతానికి ఎందుకు ఇట్ల చేస్తున్నరు? గత ప్రభుత్వం మమ్ములను ఆర్థికంగా ఎదిగేలా చూస్తే, ఈ ప్రభుత్వం మాత్రం అప్పుల పాలు చేసింది. ఓట్లకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు వేరున్నయ్. ఇప్పుడు చేస్తున్న పనులు వేరున్నయ్. మేమంతా కాంగ్రెస్ పార్టీకే మద్దతిచ్చినం. మేము ఓట్లేయందే హుజూరాబాదుల కాంగ్రెస్‌కు గన్ని ఓట్లచ్చినయా..? ఓట్లకు దళిత బంధుకు సంబంధమే లేదు. మమ్ములను ఏడాదిన్నర నుంచి ఎందుకు ఏడిపిస్తున్నరు? కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములను ఆదరిస్తదని సంబురపడితే గిట్ల జేస్తరా..? మమ్ముల ఇబ్బంది పెట్టుడు మీకు మంచిది కాదు. కోమల, ఇల్లందకుంట మేం బాగుపడుడు ఇష్టం లేదా? మా కష్టాలు చూడ లేక కేసీఆర్ మాకు దళిత బంధు పథకం పెట్టిండు. మమ్ములను ఓ దారిల పెట్టాల్నని చూసిండు. దళిత బంధు కింద మొదటి సారి వచ్చిన పైసలతోని దుకాణాలు పెట్టుకున్నం. పైసలు సరిపోక అప్పులు తెచ్చి షాపులు నడుపుతున్నం. వడ్డీ మీద వడ్డీ పెరుగుతంది. అప్పులు ఇచ్చినోళ్లు అడుగుతున్నరు. మా మీద నమ్మకం పోతంది. ఇగస్తయి ఇస్తం.. ఆగస్తయి ఇస్తమని ఇన్ని రోజులు జరిపిన్రు. మా పైసలు మాకు ఇచ్చేతానికి మీ కేం కడుపునొప్పయితంది. మేం బాగుపడుడు ప్రభుత్వానికి ఇష్టం లేదా..? ఇప్పటికి యాడాదినర్ధమైతంది ఇంకెప్పుడు ఇస్తరు? మేం అప్పులు కట్టుకోవద్దా..? రూపాయి సంపాయించుకోవద్దా..? శనిగరపు సమ్మక్క, ఇల్లందకుంట దళితులంతా బజారున పడుతరు దళితబంధు పథకానికి ఎంపికైన వారంతా మొదటి విడుత డబ్బులతో యూనిట్లు మొదలు పెట్టిన్రు. ఇప్పుడిప్పుడే యూనిట్లు పురోగతిలోకి వస్తున్నయి. రెండో విడుత డబ్బులతో యూనిట్లపై మరింత పెట్టుబడి పెట్టి, ముందుకు పోవాలంటే డబ్బులు డ్రా చేసుకోనివ్వాలె. లేదంటే అప్పులు తెచ్చి యూనిట్లు నడిపిస్తున్న దళితులంతా బజారున పడే పరిస్థితి కనిపిస్తున్నది. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన వారున్నరు. డబ్బులు విడిపించుకోకుండా ప్రభుత్వం అడ్డుపడుతుండడంతో వారంతా దివాళా తీసుడు ఖాయం. అప్పులు ఇచ్చిన వాళ్లంతా ఒత్తిడి తెస్తే వారికి ఏం ఇవ్వాలే? యూనిట్లను మేమెలా నడపాలే? రాష్ట్ర ప్రభుత్వం ఇది ఆలోచించాలె. లేకుంటే ఒత్తిడి ఎక్కువై మేమంతా మా కుటుంబాలు విడిచి పారిపోవాల్సి వస్తది. అలా జరిగితే, ఆ పాపం రాష్ట్ర ప్రభుత్వానిదే అయితది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికైనా మా డబ్బులు మేం విడిపించుకునేలా చూడాలి. లేకుంటే సామూహికంగా హైదరాబాద్‌కు పాదయాత్ర చేపడుతం. కొలుగూరి సురేశ్, జమ్మికుంట అధికారులు చొరవ చూపాలి ఫ్రీజ్ చేసిన దళితబంధు ఖాతాల్లోని డబ్బులు గ్రౌండింగ్ చేయాలంటూ జనవరి 27న ఉత్తర్వులు విడుదల చేసిన్రు. కానీ, ఇప్పటివరకు గ్రౌండింగ్ చేస్తలేరు. రీవెరిఫికేషన్ చేస్తామంటూ మమ్ములను ఇబ్బందులు పెడుతున్రు. దళితబంధు పథకంలో ప్రారంభించిన యూనిట్లన్నీ ఎక్కువ మంది సొంత స్థలం లేకపోవడంతో అద్దె ఇళ్లల్లో ఏర్పాటు చేసుకున్నరు. మొదటి విడుతల వచ్చిన మొత్తంతో యూనిట్ సామగ్రి తెచ్చుకున్నరు. రెండో విడత డబ్బులు రాక అద్దెలు చెల్లించలేక వాటిని ఖాళీ చేసి, వేరే చోట్ల ఏర్పాటు చేసుకున్నరు. దీనిని ప్రశ్నిస్తే మాకేం తెలియదు? ఉన్నతాధికారుల ఆదేశాలంటూ అధికారులు తప్పించుకుంటున్నరు. ఇప్పటికైనా మా బ్యాంకు ఖాతాల్లోని నగదు విడిపించుకునేలా అధికారులు చొరవ చూపాలె. లేదంటే ఆందోళనలు మరింత ఉధృతం చేయక తప్పదు. నరేశ్, జమ్మికుంట ఏడాదిన్నరగా పోరాటం కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధించినట్టు అధికారులు చెప్పడంతో లబ్ధిదారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. తమ ఖాతాల్లో ఉన్న డబ్బులు తాము విడిపించుకునేందుకు ప్రభుత్వ ఆంక్షలేమిటని ప్రశ్నించారు. 'దళిత బంధు సాధన సమితి' పేరిట ఒక వేదికను ఏర్పాటు చేసుకొని ఆందోళనలు, నిరసనలు ప్రారంభించారు. అధికార కాంగ్రెస్ మినహా బీఆర్ఎస్ సహా వివిధ రాజకీయ పక్షాలు వీరికి మద్దతుగా నిలిచాయి. నిరంతర పోరాటాలు చేస్తున్న దళితబంధు సాధన సమితిపై పోలీసుల ఆంక్షలు మొదలయ్యాయి. దళితులు ఏదైనా నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిసిన వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం మొదలు పెట్టారు. దళితబంధు గురించి ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేశారు. అండగా నిలిచిన ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులపైనా కేసులు పెట్టారు. తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత బంధు ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేస్తూ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. దీంతో దళితుల్లో ఆశలు చిగురించాయి. సర్క్యులర్ విడుదలైన రెండు రోజులకే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో దళిత బంధుకు మరోసారి ఆటంకాలు ఎదురయ్యాయి. ఎన్నికలు ముగిసి, కోడ్ ఎత్తి వేసే వరకు దళితులు నిరీక్షించారు.




నవభూమి

కరీంనగర్

అనుబంధం

14 మే,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### రోడ్డెక్కిన రైతన్న..కొనుగోలు కేంద్రంలో ధాన్యం

## కాంటా పెడతలేరని ధర్నా



**సిరిసిల్ల –నవభూమి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో రైతులు రోడ్డెక్కారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్లక్ష్య వైఖరితోపాటు ధాన్యం కాంటా వేస్తలేరని ఆందోళన చేశారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని సిరిసిల్ల– సిద్దిపేట రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా చేశారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సన్న వడ్లు పూర్తిగా కొనుగోలు చేయలేదని, కాంటా పెట్టిన సన్న వడ్లను కూడా వదిలేశారన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి తీసుకెళ్లిన వడ్లను కేటాయించిన రైస్ మిల్లు అన్‌లోడింగ్ చేయలేదని, కొనుగోలు కేంద్రంలో ఉన్న వడ్లను తీసుకపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన సన్నవాడ్లకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు. కనీసం ఆన్‌లైన్‌లో ఎంట్రీ కూడా చేయలేదని, ఎప్పుడు డబ్బులు ఇస్తారని ఫైర్ అయ్యారు. అన్ని మండలాల్లో సన్న వడ్లు కొనుగోలు చేసిన అధికారులు, ఒక తంగళ్లపల్లి మండలంలోని సన్న వడ్లను ఎందుకు పెండింగ్ పెడుతున్నారని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు కేంద్రంలో ధాన్యము కొనుగోలు చేసి, ఆ మొత్తానికి ఖాతాలో నగదు వేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కొనుగోలు కేంద్రాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో జిల్లెళ్ళ, నెరెల్ల రైతులు పాల్గొన్నారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు మాట్ల మధు, చెన్నమనేని వెంకట్రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, అబ్బా డి తిరుపతి రెడ్డి, సతీష్ రెడ్డి తో పాటు పార్టీ నేతలు రైతులతో కలిసి ఆందోళన చేశారు.

## 'ప్రజావాణి'పై పట్టింపేది?



## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి



**పెద్దపల్లి -నవభూమి:** ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం పెద్దకల్వల, మూలసాల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేశామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## యూనిట్ల మంజూరులో నిబంధనలు పాటించాలి



**పెద్దపల్లి, -నవభూమి:** అర్హులకు యువ వికాసం కింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు చేయాలని, నిబంధనలు పాటించా లని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో రాజీవ్ యువ వికాసంపై సంబం ధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికా సం కింద వచ్చిన దరఖాస్తుదారులు గతంలో ఏదైనా ఎన్‌పిఏ, వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి అర్హులైన జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈనెల 14 వరకు ఎంపిడివోలు మండలాల వారీగా బ్యాం కులో ఆమోదించిన అర్హుల జాబితా వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి సమర్పించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డీఆర్‌డీవో అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్ప గించాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేస్తామన్నారు. దాని ప్రకారం లబ్ధిదారుని పేరు మీద బ్యాం కు ఖాతా ప్రారంభించాలని, జూన్ 1 లోపల యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారు లకు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

**పెద్దపల్లి -నవభూమి:** పాలీసెట్ 2025కు ఏర్పాటు పూర్తయినట్లు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె.లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. జిల్లాలో ఆరు పరీక్ష కేంద్రాల్లో మంగళవారం పరీక్ష నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 2488 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో చీఫ్ సూపరింటెం డెంట్లకు, జిల్లా కోఆర్డినేటర్‌లకు పరీక్ష నిర్వహణకు సంబంధించిన వివ రాలను కో ఆర్డినేటర్ వెల్లడించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహిస్తామని, విద్యార్థులను గంట ముందు నుంచే పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు, పెన్సిల్, పెన్‌తోసహా పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించమన్నారు.

### రథోత్సవంతో వైభవంగా ఖిలా వనపర్తి

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం



**ధర్మారం ,-నవభూమి:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలా వనపర్తి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి కొన్న కాంతారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోలుదాసరి సంతోష్, ఆలయ ధర్మకర్తలు జక్కుల మానస సంతోష్, నూనె లక్ష్మి మల్లేష్, సాగంటి సంతోష్ కుమార్, మల్లెత్తుల సంతోష్, జంగిలి రాజు, కాశీపాక అశోక్, అర్చక ధర్మకర్త గరిమెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి ఆలయ ప్రాంగణంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహించారు.ఇట్టి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం చివరి రోజున స్వామివారి రథోత్సవం ( జాతర) అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రథం వద్ద మంగళవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథంపై లక్ష్మీదేవి, శ్రీ నరసింహుడి ఉత్సవమూర్తుల విగ్రహాలు పెట్టి భక్తులు కలిసి లాగడంతో జాతర మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతర ఉత్సవానికి మంచిర్యాల ,గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు.ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు జాతర ఉత్సవానికి హాజరుకాగా ఆలయ కమిటీ చైర్మన్ సంతోష్, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ కమిటీ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు .కాగా ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు గుడి ప్రాంగణంలో ఉన్న రథాన్ని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. కాగా తమ కోరిన కోరికలు తీరాయని స్వామికి పట్టేనామాలు, కోరమీసాలు భక్తులు సమర్పించుకున్నారు. తమకు తోచిన విధంగా భక్తులు హుండీలో నగదు తో పాటు కానుకలు వేశారు.మొక్కులు సమర్పించిన అనంతరం గుడి ఎదుట స్వామివారికి కోళ్లను, మేకలను బలి ఇచ్చారు. ఎంతోమంది భక్తులు ఆలయ పరిసరాలలో వంటలు చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా సహపంక్తి భోజనాలు చేశారు. పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ లావుడియా రూప్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగి రెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కొత్త నరసింహం, పార్టీ నాయకులు చింతల ప్రదీప్ రెడ్డి, చింతల జగన్ మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి'పై పట్టింపేది?

**కలెక్టరేట్,-నవభూమి:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో విపరీతమైన జాప్యం నెలకొంటుందనే విమర్శలు వస్తున్నాయి. వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తుండగా, కేవలం పదుల సంఖ్య లో మాత్రమే పరిష్కారానికి నోచుకుంటున్నాయనే ఆవేదన ఆర్జీదారుల నుంచి వ్యక్తమవుతోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఉన్నతాధికారుల ఎదుట గోడు వెళ్లబోసుకుంటే న్యాయం జరగడంలేదని వాపోతున్నారు. సత్వర న్యాయం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదులు అందజేస్తున్నా.. కొన్నిశాఖల యంత్రాంగం మినహా మిగతాశాఖల్లో మాత్రం ప్రజావాణి ఫిర్యాదులపై ఎలాంటి స్పందన కానరావడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటూ, పరిష్కరించినట్లు ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తున్నారనే విమర్శలున్నాయి. ఫిర్యాదు చేసిన వారికి సమస్య పరిష్కారమైతే అయినట్లు, కాకుంటే ఎందుకు కాలేదో వివరణతో కూడిన సమాధానం 15రోజుల్లో ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, ఇవేమీ పాటించకుండా ఫిర్యాదు దారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఆర్జీదారులు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతుండడం షరామామూలుగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, సోమవారం నాటి ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి 264 మంది దరఖాస్తులు అందజేయగా, వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందిన ఫిర్యాదులే ఉన్నాయి. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతితోపాటు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి మా గ్రామ శివారులోని సర్వేనంబర్ 215లో 28గుంటల భూమిని 2011లో అప్పటి ప్రభుత్వం తన పేరిట పట్టా చేసి.. కాగితాలు అందజేసింది. 15ఏండ్లుగా తమ కుటుంబం ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. 2024లో తహసీల్దార్‌గా వచ్చిన రమేశ్ సారు మా కొడుకును ఆఫీస్‌కు పిలిపించుకున్నాడు. మీకు ఇచ్చిన భూమి పట్టా రద్దు చేయకుండా ఉండాలంటే రూ.5లక్షలు ఇవ్వాలని అడిగిండు. మా వద్ద డబ్బుల్లేవని చెప్పినా పట్టించుకుంటలేడు. ఈ విషయమై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే.. తాను బదిలీ అయి వెళ్లేలోగా పట్టా రద్దు చేస్తానంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడు. తన భూమిలో ఉన్న గుంతను పూడ్చుతుండగా రెవెన్యూ అధికారులను పంపి మెమో ఇచ్చిండు. కులం సర్టిఫికేట్ కోసం నా కోడలు దరఖాస్తు చేసుకుంటే ఇవ్వడం లేదు. సదరు అధికారిపై చర్యలు తీసుకుని, తమ కుటుంబం ఆత్మహత్య చేసుకోకుండా కాపాడండి.డంపింగ్ యార్డు ఎత్తివేయండి నగర సమీపంలోని మానేరు నది ఒడ్డున ఉన్న డంపింగ్‌యార్డుతో కొన్నేళ్ల నుంచి కోతిరాంపూర్, అలకాపురి, హౌసింగ్‌బోర్డు ప్రాంతాల్లోని తాము ఇబ్బంది పడుతున్నాం. యార్డు నుంచి వచ్చే పొగ, వాసన భరించలేక రోగాల పాలవుతున్నాం. పసి పిల్లలు, గర్భిణులు, వయోవృద్ధుల బాధలు వర్ణాతీతం. దగ్గు, దమ్ము, గుండె సంబంధిత వ్యాధులబారిన పడుతున్నాం. వెంటనే డంపింగ్ యార్డు ఎత్తివేసి, వేలాది మందిని అనారోగ్యాల బారినుంచి కాపాడాలి.



# కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎవరు?



**కరీంనగర్ -నవభూమి:** జిల్లా రాజకీయాలకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కీలక కేంద్రం. అన్ని పార్టీల రాజకీయాలకు ఇదే కేంద్రబిందువై ముందుకు నడిపిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షుడిని నియమించడంలో పార్టీ అధిష్ఠానం కొద్ది నెలలుగా తర్జనభర్జన పడుతున్నది. ఇప్పుడు నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జి లేకుండా పోయాడు.'పురుమల్ల' సస్పెన్షన్‌తో..కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇక్కడ పోటీచేసి ఓడిపోయిన పురుమల్ల శ్రీనివాస్ వ్యవహరిస్తూ వస్తున్నారు. ఆయన ఆ పదవిలో ఉన్నా ఆయన మాట ఏది చెల్లుబాటుకాక ఆయన పంపిన ఏ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడక ఉత్సవ విగ్రహంలా ఉండాల్సి వచ్చింది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తికిలోనై అందుకు కారణం జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంటూ పలు సందర్భాలలో బాహాటంగా, సమావేశాల్లో పరోక్షంగా వ్యాఖ్యానిస్తూ వచ్చారు. సమావేశాల్లో ఆయన మాట్లాడిన మాటలు ఆన్‌ది రికార్డు కావడంతో ఈ నియోజకవర్గానికే చెందిన కొందరు నేతలు అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. దీంతో షోకాజ్ నోటీస్ ఇచ్చి ఆయన ఇచ్చిన జవాబుతో సంతృప్తి చెందక టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన ఇంకా కాంగ్రెస్‌లో తన కథ ముగిసిపోలేదని, త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్‌లో తన రాజకీయ భవిష్యత్ ఏమిటో చర్చించిన తర్వాత అసలు కార్యాచరణ ప్రకటిస్తానని, ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నానని చెబుతున్నారు. ఆయన ప్రయత్నాలు అలా కొనసాగుతుండగా మరికొందరు నేతలు మాత్రం నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.ఎవరికి వారే ప్రయత్నాలు కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ఎంపీ స్థానంలో పోటీ చేసి పరాజయంపాలైన వెలిచాల రాజేంందర్‌రావు, పట్టభద్రుల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పేర్లు తెరపైకి వస్తున్నాయి. రాజేందర్‌రావు ఇంతకాలం డీసీసీ అధ్యక్ష పదవికోసం పోటీపడుతూ వచ్చారు. ఆ పదవి వ్యవహారం ఎటూ తేలకపోవడంతో దాంతోపాటు ప్రస్తుతం ఖాళీ అయిన నియోజకవర్గ ఇన్‌చార్జి పదవి కోసం కూడా ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం పొందేందుకు మొదటి స్థానంలో పోటీలో ఉండవచ్చని ఈ పదవి కోసం అందరూ ప్రయత్నిస్తున్నారు. రాజేందర్‌రావుకు మద్దతుగా మాజీ కార్పొరేటర్లతోపాటు మరికొందరు ఇప్పటికే డీసీసీ అధ్యక్ష పదవి అప్పగించాలని కోరడం కోసం గాంధీభవన్‌కు వెళ్లారు. ప్రస్తుతం ఆయన నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడుతూ తాను ఇన్‌చార్జి పదవి కోసం ప్రయత్నిస్తున్నానని, మద్దతు ఇవ్వాలని కోరుతున్నారని ప్రచారం జరుగుతున్నది. మరోవైపు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి శ్రీధర్‌బాబు, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లుగా చెబుతున్న అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించవచ్చనే ప్రచారం జరుగుతున్నది. ఈ ఇద్దరు నేతల ప్రచారం చూసిన పాత కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. వీరికి మద్దతు ప్రకటిస్తున్న మాజీ కార్పొరేటర్లందరు ఇతర పార్టీలకు వెళ్లి ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరిన పారాచూట్ నేతలని, వారిని విశ్వాసంలోకి తీసుకుని, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని పట్టుకుని ఉన్న తమలాంటి వారిని విస్మరిస్తున్నారని పాత సీనియర్ నేతలందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు జెండా మోసి, ఎన్నికల్లో ఓట్లేయించిన వాళ్లమైన విస్మరించడం ఏమిటని అసంతృప్తిగా ఉన్నారు. వీరంతా రెండు రోజుల క్రితం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి తమ ఆవేదనను తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుని దృష్టికి, ఇతర ముఖ్యుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సీనియర్ కాంగ్రెస్ నేతలకు న్యాయం చేయాలని కోరితే ఆయన వారికి పార్టీ నాయకత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని నచ్చజెప్పినట్లు సవరీచారం. వారు దాంతో సంతృప్తిచెందక గాంధీభవన్‌కు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లను కలిసి ఈ వ్యవహారంలో తమకు న్యాయం చేయాలని కోరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.జిల్లా రాజకీయాల్లో కీలకం గత నాలుగు ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ గెల్చుకోలేకపోయింది. ఈ నాలుగు ఎన్నికల్లో ఒకసారి పొన్నం ప్రభాకర్, రెండుసార్లు ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లో ఉన్న చల్మెడ లక్ష్మీనరసింహరావు, నాలుగోసారి పురుమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయారు. వరుసగా ఈ నాలుగు ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి ఒకసారి, బీఆర్‌ఎస్ నుంచి మూడుసార్లు ప్రస్తుత శాసనసభ్యుడు గంగుల కమలాకర్ గెలుస్తూ వచ్చారు. జిల్లా కేంద్రంలో రాజకీయాలకు కీలకమైన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానం కోల్పోయిన కాంగ్రెస్ వరుసగా రెండు ఎంపీ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోలేకపోయింది. ఈ రెండు ఎన్నికల్లో బీజేపీకి చెందిన ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ఎంపీగా గెలుపొందారు. ప్రస్తుతం ఎంపీగా బీజేపీకి చెందిన సంజయ్ కుమార్, ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్‌కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తుండగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పదవికాలం ముగిసే వరకు బీఆర్‌ఎస్‌కు చెందిన సునీల్‌రావుమేయర్‌గా ఉన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మెజార్టీ ఓట్లు కరీంనగర్‌లోనే ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మేయర్‌గా గెలవాలంటే ఆ పార్టీకి గట్టిపట్టు ఉండాల్సి ఉంటుంది. కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో ఈ రెండు స్థానాలు గెల్చుకోవాలంటే తీవ్రంగా చెమటోడ్చాల్సి ఉంటుంది. సమన్వయంతో అందరిని కలిసికట్టుగా నడిపించగలిగి కొత్తవారిని ఆకర్షించి ఆహ్వానించేవారు ఇక్కడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, డీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపడితేనే అది సాధ్యమవుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అధిష్ఠానం ఆ దిశగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## గౌతమ బుద్ధుడి బోధనలు మానవాళికి ఆచరణీయం



**ఎలిగేడు, -నవభూమి:** గౌతమ బుద్ధుడి బోధనలు విశ్వమానవాళికి ఆచరణనీయమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. వడుకాపూర్ గ్రామ పరిధిలో గల అతి ప్రాచీన బౌద్ధ స్తూపం వద్ద సోమవారం బుద్ధపూర్ణిమను పురస్కరించుకుని జూలపల్లి, ఎలిగేడు మండలాల దళిత సంఘాల నాయకులు, బౌద్ధిస్టులు గౌతమ బుద్ధుడి జయంతి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయరమణారావు బుద్ధుడి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మానవజాతికి సహనాన్ని, ప్రేమతత్వాన్ని, అహింసను, శాంతిని పంచిన బుద్ధుడి బోధనలు అందరికి ఆదర్శంగా నిలిచాయన్నారు.అంతకు ముందు ఎమ్మెల్యే పంచశీల జెండాను ఆవిష్కరించారు. బుద్ధక్షేత్రానికి రావడానికి రహదారి సరిగా లేదని, తారురోడ్డు నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ దేవా శ్రీనివాస్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదానం అవయవదాన పత్రాన్ని అందించారు. ఎస్ఐ సనత్‌కుమార్, విశ్రాంత సబ్‌ఇన్‌స్పెక్టర్ పుల్లయ్య కాంబ్లే, దేవ శ్రీనివాస్, పర్శరాములుగౌడ్, మొగురం రమేష్, పాటకుల భూమయ్య, పలువురు నాయకులు బౌద్ధిస్టులు, పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా సమస్యల పరిష్కారం



**సైదాపూర్, -నవభూమి:** భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కస్కారమవుతాయని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. భూ భారతి చట్టం పైలట్ ప్రాజెక్టులో భాగంగా సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్ దుద్దెనపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. వివిద భూ సమస్యలపై దుద్దెనపల్లిలో 61, బొమ్మకల్‌లో 32 దరఖాస్తులు వచ్చాయని, రెండు గ్రామాల్లో కలిపి 93 ధరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ తెలిపారు.

## ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్మీ సంఘీభావ ర్యాలీ

**సుభాష్‌నగర్, -నవభూమి:** పాకిస్తాన్‌పై యుద్దం చేస్తున్న భారత్ జవాన్లకు మద్దతుగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆద్వర్యంలో సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన ఈ ర్యాలీని కలెక్టర్ పమేలాసత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయక భారత ప్రజలను చంపివేయడం అమానుష చర్య అని అన్నారు. ఆపరేషన్ సింధూరంతో ఉగ్రవాదుల స్థావరాలను, ఉగ్రవాదులను మట్టికరిపించారని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మికిరణ్, సుప్రియ, సరస్వతి, రామకృష్ణ, పవన్‌కుమార్, శ్రీనివాస్, జనార్దన్‌రావు, ఏసీపీ వెంకటస్వామి, సీఐలు సృజన్‌రెడ్డి, కోటేశ్వరరావు, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద ప్రజాకళారూపాలను పరిరక్షించుకుందాం

**మానకొండూరు-నవభూమి:** ఒక తరం నుండి మరో తరానికి సంస్కృతి సంప్రదాయాలు, మానవ నాగరికత మూలాలను చేరవేయడానికి వారధిగా నిలుస్తున్న గ్రామీణ జానపద ప్రజాకళారూపాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బహుభాషావేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ అన్నారు. మానకొండూరు మండలం, మద్దికుంట గ్రామంలో శ్రీశివమారుతి భజన మండలి ఆధ్వర్యంలో జరుగు చిరుతల రామాయణ నాటక ప్రదర్శన కరపత్రాన్ని ఆయన మంగళవారం కరీంనగర్ లో ఆవిష్కరించారు.మానవ జీవితాన్ని సంస్కరించగల మహా దృశ్యకావ్యం చిరుతల రామాయణమని పేర్కొన్నారు. మహోన్నతమైన మానవ జీవితాన్ని ప్రతిబింబించే కళలు ఎల్లకాలం వర్ధిల్లితేనే సమాజంలో మానవత్వం రాజిల్లుతుందని అన్నారు. రామాయణంలో అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం, వినియంతో ఒదగడం, వివేకంతో ఎదగడం, జీవకారుణ్య భావన, ప్రకృతి లాలన వంటి అనేక జీవన మూలాలు ముడిపడి ఉన్నాయన్నారు.ఉత్తమ ధర్మాలను ఆచరిస్తేనే మనిషి మనిషిగా ఎదగగలడని, ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యమైన రామాయణం నేర్పుతుందన్నారు. మద్దికుంట గ్రామ రంగస్థల కళాకారులచే ప్రదర్శించే చిరుతల రామాయణంలో బుధవారం14న భరతుని పాదుకాపట్టాభిషేకం, గురువారం 15న సుగ్రీవ పట్టాభిషేకం, శుక్రవారం16న విభీషణ పట్టాభిషేకం, 17న శ్రీసీతారాముల పట్టాభిషేక మహోత్సవం, ప్రతీరోజు రాత్రి 8 గంటల నుంచి 2 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని పేర్కొన్నారు.కవులు, కళాకారులు, కళాభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి, ఈ నాటక ప్రదర్శనను విజయవంతం చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కవులు అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, కూకట్ల తిరుపతి, పెనుకొండ బసవేశ్వర్, జనగాని యుగంధర్ రంగస్థల కళాకారులు గోపగాని నరేందర్, కెక్కర్ల వెంకటేశం, బొంగోని శ్రీనివాస్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణం... కమనీయం...



**కరీంనగర్ -నవభూమి:** నగరంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనారాయణస్వామి కల్యాణ మహెూత్సవాన్ని సోమవారం కన్నుల పండువలా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో సహస్రదీపాలంకరణ సేవ నిర్వహించారు. రాత్రి గరుడ వాహన సేవలో భాగంగా శ్రీవారు ప్రకాశంగంజ్, టవర్‌సర్కిల్, రాజీవ్‌చౌక్ ద్వారా విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో కందుల సుధాకర్ పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో దర్జాగా కాలువ కబ్జా గ్రీవెన్ సెల్‌కు స్థానికుల ఫిర్యాదు

**కోల్ సిటీ,-నవభూమి:** రామగుండం నగర పాలక సంస్థ పరిధి గోదావరిఖని రమేష్ నగర్ లో ఓ వ్యక్తి దర్జాగా కాలువను కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నాడు. ఇదే విషయమై ఆ కాలనీ ప్రజలు ఈనెల 10న ఆన్లైన్ ద్వారా గ్రీవెన్ సెల్ కు ఫిర్యాదు చేశారు. రమేష్ నగర్ లోని ఇంటి నం.15 2-331 యజమాని గడ్డం జయశంకర్ అనే వ్యక్తి కాలనీలోని కాలువను ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నాడని, కాలువ నీరు పారకుండా పిల్లర్ నిర్మిస్తున్నాడని స్థానికులు ఫొటోలు తీసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.కాలువను ఆక్రమించి పిల్లర్ నిర్మాణం చేపడుతుండగా కాలనీ వాసులంతా వెళ్లి అడగగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండని దబాయించాడని, ఈ విషయంలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. పైగా రోడ్డుకు అడ్డుగా ర్యాంపు నిర్మాణం కూడా చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల రామగుండం నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నా, ఎక్కడైన ఆక్రమణలు జరిగినా నేరుగా కార్యాలయంకు రావల్సిన అవసరం లేదని, ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ప్రకటన విడుదల చేయగా, స్పందించిన కాలనీ వాసులు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.కానీ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యాలయంకు వెళ్లి అడిగితే టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అడగాలని తిప్పించుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# కేడీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మల్లాపూర్, -నవభూమి:** కేడీసీసీబీ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కోరారు. కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు, మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్మించిన కేడీసీసీబీ నూతన భవనాలను సోమవారం ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి ప్రారంభించారు. ఆయా చోట్ల కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ, సహకార బ్యాంక్‌ల ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలందిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని, కోరుట్ల కేడీసీసీబీ రూ. 205 కోట్ల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు.రాష్ట్రంలోనే జిల్లా కేడీసీసీబీ రుణాల మంజూరులో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, జిల్లాలో సహకార సంఘాలు నిలదొక్కుకోవడానికి కొండూరి రవీందర్‌రావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లా కేడీసీసీబీ రూ. 10 వేల కోట్ల టర్నోవర్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కేడీసీసీబీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కోరుట్లలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, బ్యాంక్ మేనేజర్ మున్వర్, కేడీసీసీబీ డైరెక్టర్లు మోహన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు ఎలిశెట్టి భూంరెడ్డి, సింగిరెడ్డి నర్సారెడ్డి, ఆదిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భూమయ్య, సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, సింగిరెడ్డి నారాయణ రెడ్డి, మల్లాపూర్‌లో కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణరావు, సహకార సంఘం చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, బద్దం అంజిరెడ్డి, నేరేళ్ల మోహన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నరేశ్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.గోదాములు ప్రారంభం రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రాథమిక సహకార సంఘాలు ఎంతో కృషి చేస్తాయని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండలంలోని సర్పరాజ్‌పూర్, పైడిమడుగు, జోగన్‌పల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాములను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్యాంకు సేవలను రైతులతో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జిల్లా సహకార సంఘాల ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు, భూంరెడ్డి, ఆదిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకట్రావ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 14న ఉమ్మడి జిల్లా

# పౌర హక్కుల సంఘం 5వ మహాసభలు

**జగిత్యాల, -నవభూమి:** ఈనెల 14న కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో జరుగనున్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను విజయ వంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి పిలుపు నిచ్చారు. జగిత్యాలలోని ఆర్డీవో చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షతన పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు మహా సభల కరపత్రంను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదన కుమార స్వామి మాట్లాడుతూ ఈనెల 14 బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో ఈ మహా సభలు జరుగుతాయని అన్నారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నలు మూలల నుండి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, సామాజిక వేత్తలు, కార్మికులు, కర్షకులు, విద్యా వంతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై బహిరంగ సభలో వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి ప్రసంగిస్తారని ఆయన వివరించారు.మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు నిర్వహించాలి రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామ్య వాదులు, హక్కుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాయని ఆయన వివరించారు. మావోయిస్టు పార్టీ రెండు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూ ల ద్వారా శాంతి చర్చలకు తాము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని పీస్ కమిటీ, దేశ వ్యాప్త మేధావుల కమిటీ శాంతి చర్చల కోసం కృషి చేస్తుందన్నారు.రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చలకు సమ్మతమని కేంద్రానికి లేఖ రాస్తామని వెల్లడించారని, ప్రజలు హర్షధ్వానాలతో జై కొట్టారని సూచించారు. దేశంలోని వామపక్షాలు, ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, ఆపరేషన్ కగార్ నిలిపివేసి, మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలనే సమయంలో కరీంనగర్ లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదో మహాసభలను నిర్వహిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత, ఉపాధ్యక్షులు నార వినోద్, కార్యవర్గ బీ లక్ష్మణ్, కడ రాజన్న, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, టిఫిజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజ మల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు చెట్టి రాజేశ్వర్, ముంజాల సత్తయ్య గౌడ్, కొప్పుల శంకర్, నారపాక నర్సన్న, గంగరాజు, నారపాక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కమాన్ -నవభూమి:** నగరంలోని రాంనగర్ రమాసత్యనారాయణ సహిత అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ దీక్షాపరులు హనుమాన్ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు అర్చకులు అనిల్ కుమార్, ప్రవీన్ కుమార్ ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తికి ఫలరస పంచావ నృతాభిషేకాలు జరిపి దీక్షా విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షుడు మల్లికార్జున రాజేందర్ మాట్లాడుతూ నమ్మకం, భక్తి, ఆర్ధ్రతతో పిలిస్తే పలికే దైవం ఆంజనేయస్వామి అని, ఇంత పెద్ద ఎత్తున భజన, పూజలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం తీర్థ ప్రసాద, అన్నప్రసాద వితరణలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ చల్ల హరికృష్ణ, మాజీ చైర్మన్ ఎ కిరణ్, కుమార్, సభ్యులు సత్యనారాయణ, చెన్నయ్య, రవీందర్, హరీశ్ గౌడ్, దీక్షాపరులు దేవేందర్, శ్యామ్, అనిల్, శంకర్, పీఆర్ఓ మునిరాజ్ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత



**ధర్మారం ,-నవభూమి:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత స్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. భక్తుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొందుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 6 న మొదలై మంగళవారం రథోత్సవం తో ముగిసాయి. ఈ క్రమంలో రథోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ఈశ్వర్ సతీమణి స్నేహలత స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథం వద్ద మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహలత వెంట మాజీ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, ఖిలావనపర్తి గ్రామ మాజీ ఎంపీటీసీ మోతే సుజాత కనకయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కీసర స్వరూప రాణి, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాకాల రాజయ్య, ఆవుల శ్రీనివాస్, గుర్రం రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా వనపర్తి శ్రీ లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



**ధర్మారం,-నవభూమి:** ఎద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి లో మంగళవారం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారిని స్థానిక బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, పార్టీ నాయకులు పాకాల రాజయ్య గౌడ్, మిట్ట తిరుపతి, బెల్లాల లక్ష్మణ్ ప్రసాద్, దాడి సదయ్య, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణుగోపాల్, రెడపాక శ్రీనివాస్, అడువాల రవి, అపర్ణ, మమత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివాలయం వార్షికోత్సవం శివపార్వతుల కల్యాణోత్సవ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, -నవభూమి:** కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ల శివాలయంలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం కమనీయంగా రమణీయంగా కనుల పండువగా జరిగింది. స్వామివార్లకు మహిళలు సారే చీర ఒడిబియ్యం నైవేద్యాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవంలో భక్తులు కట్న కానుకలు సమర్పించుకున్నారు. అర్చక పూజారి సాంబమూర్తి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అటికం శంకర్ , దాసరి లావణ్య, మాజీ ఎంపీటీసీ రావి సదానందం, వివిధ గ్రామాల భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# మహిళల సమస్యల పరిష్కారానికే సఖీ సెంటర్ల నిర్వహణ



**సిరిసిల్ల -నవభూమి:** మహిళల సమస్యల పరిష్కారానికి సఖీ సెంటర్లు పనిచేస్తున్నాయని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సఖీ సెంటర్ ను ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సఖీ సెంటర్ ను పరిశీలించి అక్కడ ఉన్న మహిళలతో కాసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ%ౌ% దేశవ్యాప్తంగా సఖీ సెంటర్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో నేషనల్ ఉమెన్స్ కమిషనర్ ఆదేశాల మేరకు సఖీ సెంటర్ ను పరిశీలించినట్లు తెలిపారు. మహిళలకు ఏ అర్ధరాత్రి సమస్య వచ్చినా ఒక్క ఫోన్ కాల్ తో సఖీ సెంటర్ స్పందిస్తుందని పేర్కొన్నారు మహిళల సమస్యల పరిష్కారానికి సెంటర్ బ్రహ్మాండంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సఖై సెంటర్లు సక్సెస్ ఫుల్ గా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నపై మరో పిడుగు

**మల్యాల, -నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నకు దెబ్బమీద దెబ్బ తగులుతున్నది. సేద్యం ఆగమాగమవుతున్నది. పథకాల అమలులో అనేక కొర్రీలు పెడుతూ సేద్యానికి దూరం చేస్తుండగా, మరోవైపు పచ్చిరొట్ట ధరలు పెంచి, సబ్సిడీపై కోత పెట్టి మరో పిడుగు వేసింది. రూ.వందో.. రెండొందలో కాదు ఏకంగా రెండింతలు చేసి మోయలేని భారం మోపింది. రైతులు ఏటా సాగుకు ముందు భూమి సారవంతానికి, పంట దిగుబడి కోసం పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ, పిల్లిపెసర చల్లుకుంటారు. ఏపుగా పెరగ్గానే కలియదున్ని ఎరువుగా మార్చుకొని నేలను సాగుకు సంసిద్ధం చేసుకుంటారు. అయితే ఈ యేడాది విత్తనాల ధరను భారీగా పెంచేసింది గతేడాది 30 కిలోల జీలుగు విత్తనాల బస్తా ధర 1,116 ఉండగా, ఈ యేడాది 2,137.50 పెరిగింది. అంటే ఒక్కో బస్తాపై అదనంగా 1021.50 పెంచింది. అదే 40 కిలోల జనుము బస్తా గతేడాది 1,448 ఉండగా, అది ఇప్పుడు 2510కు చేరింది. అంటే 1,062 అదనంగా పెరిగింది. గతేడాది పిల్లిపెసరు 20 కిలోల బస్తా ధర 1,084 ఉండగా, ఈ యేడాది 2,055కు పెంచింది. అంటే ఒక్క బస్తాపై అదనంగా 971 పెరిగింది. గతేడాది పచ్చిరొట్ట విత్తనాలపై 60 శాతం సబ్సిడీపై ఇవ్వగా, ఈ యేడాది 10 శాతం కుదించి 50 శాతం రాయితీకి అందజేయాలని నిర్ణయించింది.

# రత్నాపూర్‌లో ఇండస్ట్రియల్ కారిడార్‌కు రైతుల సమ్మతి



**రామగిరి -నవభూమి:** తమ గ్రామ శివారు లో ప్రభుత్వం తలపెట్టిన ఇండస్ట్రియల్ కారిడారు ఏర్పాటు కు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో రత్నాపూర్ గ్రామానికి సంబంధించిన రైతులు మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి తమ గ్రామం లో నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ కారిడార్ నెలకొలపాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని కోక కోలా కంపెని ఈ ప్రాంతంలో నేలకొల్పడం ద్వారా నిరుద్యోగులైన యువతకు ఈ ప్రాంతంలోనే మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వారికి తెలియజేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి సరియైన నష్టపరిహారం, రత్నాపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రత్నాపూర్ గ్రామ రామగిరి మండల మహిళాలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజులలో ఇక్కడే వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యేలా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతానికి డెవలప్ చేస్తానని మంత్రి గంట పదంగా వారికి చెప్పారని తెలిసింది. రత్నాపూర్ రైతులు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన వారిలో రైతులు కొంద్రు అంజన్న కొడాలి సది, ధర్ముల వెంకటేష్, కండె పోషం, కెక్కర్ల శ్రీనివాస్ దాసరి రామచందర్, తొట్ల రాయమల్లు యాదవ్, కండె గట్టయ్య, మన్నాల రవీందర్, మన్నాల రాజు, దాసరి సురేష్, గొర్రె కొమురయ్య యాదవ్, బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం, మన్నల లాలు, మన్నల శ్రీనివాస్, సాయి సంజయ్ వర్మ, రావికంటి అరవింద్, పలువురు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్

**సిరిసిల్ల -నవభూమి:** కాంగ్రెస్ సర్కార్ రైతులను ఉసురు పోసుకుంటున్నదని, రైతులు గోస పడుతుంటే మరో వైపు రేవంత్ రెడ్డి అందాల పోటీల్లో మునిగి తేలుతున్నాడని కేటీఆర్ సేనా తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తంగళ్ళప ల్లి మండలం బద్దెన పల్లి లో కేటీఆర్ సేనా గ్రామ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సమయానికి ధాన్యాన్ని కొనకుండా రైతుల ఊసురు తీస్తున్న రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వంమని ఆరోపించారు. ఒకవైపు వడదెబ్బకు తాళలేక వడ్ల కుప్పలపైనే బలి అవుతున్న రైతన్నలు ఇంకోవైపు అందాల పోటీల్లో మునిగితేలుతున్న రైతు ద్రోహి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. రైతుల పై తీరు మార్చుకోకపోతే రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన సేన గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివెరీ స్టెప్పి మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న మోసలను ప్రజాల కు వివరస్తూ ప్రభుత్వ వైకరిని ఎండగట్టి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు %దీ=హా% పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి మల్లోసారి పార్టీ ని అధికారం తెచ్చేవరకు నిరంతరం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో %ఖు=% సేన బద్దెనపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి కొలపురి రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ శివరాత్రి ఐలయ్య మండల ఉపాధ్యాక్షులు ,రేగుల రాజు,ప్రధాన కార్యదర్శి తౌటి శివ కృష్ణ, ఇంచార్జీ మామిడాల ఉమాశంకర్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు విన్నుబాబు, %దీ=హా% పార్టీ గ్రామశాఖ, సీనియర్ నాయకులు , ఆవునూరి వెంకట్, రాములు, సిలువెరీ చిరంజీవి, ఆగం రావు, యూత్ నాయకులు వినయ్, వికాస్ సన్నీ, విక్రమ్,అరవింద్, అజయ్ బాబు పాల్గొన్నారు.

